# అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

- మాజీ ఎంపీ పొంగులేటి పార్టీలోకి రావడాన్ని స్వాగతిస్తున్నాం
- కాంగ్రెస్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం
- సీఎల్పీనేత భట్టివిక్రమార్క వెల్లడి
- కేసీఆర్ ఓటమే లక్ష్యంగా పనిచేస్తాం
- అవసరమైతే ఒక మెట్టు దిగడానికి సిద్ధం
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- పాదయాత్ర శిబిరం వద్ద భట్టితో భేటీ అయిన పొంగులేటి

**కేతేపల్లి, ప్రభన్యూస్ :** కొట్లాడి తెచ్చుకున్న తెలం గాణ లో.. ప్రజల సంపదను దోపిడి చేస్తున్న బిఆర్ఎస్ పాలన కు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల జీవితాలు మార్పు వస్తుందని, అందుకే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీలోకి రావాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు భట్టి తెలిపారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న భట్టి స్వల్ప అస్వస్థతకు గురైన భట్టిని గురువారం మాజీ ఎంపీ పొంగులేటి పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియాతో భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారితో సమావేశం అయినా తర్వాత పార్టీలో చేరికలు, పాదయాత్ర ముగింపు సభ తేదీ ప్రకటన ఉంటుందన్నారు. ఏఐసీసీ నిర్ణయం మేరకు భారీ బహిరంగ సభలు ఉంటాయన్నారు.

ఖమ్మం సభ ద్వారా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ప్రజలకు సందేశం, భరోసా ఇస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. సర్వేల ఆధారంగా గెలిచే వారికే టికెట్స్ ఇవ్వడం జరుగు తుందని భట్టి వివరించారు. కాంగ్రెస్ ను అధికారంలోకి తీసు కురావడమే మా ఏకైక లక్ష్యం.. అదే మా ప్రధమ ప్రాధాన్యతని ఆయన తెలిపారు.

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేస్తున్న పాద యాత్రతో కేసీఆర్ పాలనకు చరమగీతం అవుతోందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. టిఆర్ ఎస్ పరిపాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బం దులను, కష్టాలను తెలుసు కొని, కాంగ్రెస్ పార్టీని అధి కారం లోకి తీసుకు రావడానికి ఎర్రటి ఎండను, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయ కుండా వంద రోజుల్లో 1150 కిలోమీటర్ల మేర భట్టి విక్రమార్క పాదయాత్ర చేయడం హర్షనీయ మన్నారు. ఎర్రటి ఎండలో నడవడం వల్ల వడదెబ్బకు గురై అస్వస్థత చెందిన భట్టిని పరామర్శించడానికి ఇక్కడికి రావడం జరిగిందని పొంగులేటి పేర్కొన్నారు.

తెలంగాణ ప్రజల కలలు నెరవేరాలంటే ఎవరితో సాధ్యమో అందరికీ తెలుసని, ఆ కలలు నెరవేర్చడానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేస్తున్న పాదయాత్ర నూటికి నూరు శాతం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ మాయ మాటలతో రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రజలకు నెరవేర్చలేదని ఆయన మండి పడ్డారు. ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. తెలంగాణ అమరవీరుల విషయంలో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను కూడా కేసీఆర్ అమలు చేయలేదని పొంగులేటి విమర్శించారు. ఇచ్చిన వాగ్దానాలు హామీలు అమలు చేయకుండా దగా చేసిన కేసీఆర్ ను తెలంగాణ ప్రజలు క్షమించరని తెలిపారు. కాంగ్రెస్‌లో చేరికల సమయంలో మా మధ్య సీట్ల ఒప్పందం లేదని, కేసీఆర్ ఓటమే లక్ష్యంగా ఐక్యతతో పని చేస్తామన్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరిక విషయమై పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ లోకి ఎవరిని తీసుకోవాలో.. వద్దో నేను చెప్పే వ్యక్తిని కాదని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రావడాన్ని స్వాగతిస్తున్నట్లు మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. పాదయాత్రలో అస్వస్థత గురైన భట్టి విక్ర మార్క ను రెండు, మూడు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచనలు చేశామని ఆయన తెలిపారు. భట్టి ఆరోగ్యంగా కోలుకున్న తర్వాత సూర్యాపేటలో పాదయాత్ర కొనసాగు తుందన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఏమి చేయలేదని దామోదర్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యం అందరిదని, అందుకోసం ఐక్యంగా పనిచేసీ అధికారంలోకి తెస్తామన్నారు.

## తెలంగాణ భవన్‌లో అమరవీరుల సంస్మరణ వేడుకలు

- నివాళి అర్పించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా.మందా జగన్నాథం

**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ :** దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల చివరి రోజైన బుధవారం తెలంగాణ భవన్‌లో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా.మందా జగన్నాథం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భవన్ రెసిడెంట్ కమిషనర్ డా.గౌరవ్ ఉప్పల్, తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజులతో కలిసి ముందుగా భవన్ ప్రాంగణంలోని అమరవీరుల స్థూపం వద్ద, తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం అమర వీరుల స్మృత్యర్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. తెలంగాణ అమరుల సంస్మరణ తీర్మానానికి అందరూ ఏక గ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా మందా జగన్నాథం మాట్లా డుతూ ఎంతో మంది త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ఇప్పటికీ ఉద్యమ రోజులు గుర్తు వస్తే బాధగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీర మరణం పొందిన వారి కోసం ఏం చేసినా తక్కువేనని ఆయన అభిప్రాయ పడ్డారు. సీఎం కేసీఆర్ అమరుల కుటుంబాలకు అండగా నిలబడ్డారని, ఆర్థిక సహాయం అందించారని ఆయన తెలిపారు. అమరుల త్యాగాలను స్మరించుకు నేందుకు హైదరాబాద్‌లో మహాస్మృతి కేంద్రాన్ని, స్మృతివనాన్ని కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందని జగన్నాథం చెప్పారు.

## సీఎల్పీ నేత భట్టికి వీహెచ్ పరామర్శ

**కేతేపల్లి, ప్రభ న్యూస్ :** కేతేపల్లి మండలకేంద్రంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శిబిరం వద్ద వడదెబ్బ కారణంగా అస్వస్థకు గురైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను వీహెచ్ హనుమంతరావు గురువారం పరామర్శించారు.ఆయన వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య, నాయకులు సుంకరబోయిన నరసింహ యాదవ్, జటంగి వెంకటనర్సయ్య, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాస్ కర్ణాకర్ రెడ్డి, బొప్పని యాదగరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, సైదులు మాచర్ల శ్రీను, మన్నెం జలందర్, కొప్పు వెంకన్న , మహేష్, తదితరులు ఉన్నారు.

## ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌కు డిగ్రీ కాలేజీలు!

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** ప్రతి సంవత్సరం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసే ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్) ర్యాంకింగ్ కోసం రాష్ట్రంలోని పలు డిగ్రీ కాలేజీల వివరాలను పంపించ నున్నారు. ర్యాంకింగ్‌లో దేశంలోని ఇతర కాలేజీలతోపాటు మన కాలేజీలు కూడా పోటీపడనున్నాయి. ఇందుకు తెలంగాణ ఉన్నత విద్యామండలి ఈమేరకు కసరత్తు చేపడుతోంది. రాష్ట్రంలోని దాదాపు40 నుంచి 50 డిగ్రీ కాలేజీలను ఈసారి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ కోసం దరఖాస్తు చేసుకునేలా చర్యలు చేపట్టనున్నారు. వీటిలో కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు కూడా ఉంటాయని తెలంగాణ ఉన్నత విద్యామండలిలోని ఓ ఉన్నతాధికారి తెలిపారు. నాణ్యమైన విద్యను అందిస్తూ ఉన్నత ప్రమాణాలు పాటించే కళాశాలలను ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో పోటీ పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 93 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు న్యాక్ గుర్తింపు లభించిందని ఆయన తెలిపారు.

## రేవంత్‌కు అమరుల పేర్లు పలికే అర్హత లేదు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** అమర వీరుల పేర్లు పలికే అర్హత ఉద్యమ ద్రోహి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి లేదని తెలంగాణ పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వై. సతీష్ రెడ్డి అన్నారు. వారి పేర్లు పలకడం అంటే వారిని అవమానించినట్లేనన్నారు. ఎందరో తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేశారని చెప్పారు. చంద్రబాబు చెప్పు చేతుల్లో పని చేస్తూ ఆనాడు రేవంత్ రెడ్డి ఉద్యమానికి వెన్నుపోటు పొడిశారంటూ విమర్శలు గుప్పించారు. రెండు కళ్ల సిద్ధాంతమంటూ యువతను రెచ్చగొట్టిన చంద్రబాబు సంకలో చేరి తెలంగాణ బిడ్డల ప్రాణత్యాగాలకు కారణమయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేంద్రం విధానంతో పెరగనున్న ఆకలి కేకలు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** కేంద్రం నిర్లక్ష్య పూరిత వైఖరితో రానున్న రోజుల్లో దేశంలో ఆకలి కేకలు పెరగనున్నాయని తెలంగాణ ఫుడ్స్ ఛైర్మన్ మేడే రాజీవ్ సాగర్ అన్నారు. రాష్ట్రాలను కాదని ఇథనాల్ కంపెనీలకు బియ్యం సరఫరా చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యమని చెప్పారు. రాష్ట్రాలు క్వింటాలుకు రూ.3400 చెల్లిస్తామని ప్రకటించినా కేటాయింపులు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇథనాల్ తయారీకి క్వింటాలుకు రూ. 2000లకే బియ్యం సరఫరా చేయడంపై కేంద్రాన్ని ప్రశ్నించారు. ఓపెన్ మార్కెట్లో సేల్ స్కీం కింద ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రాలకు కేటాయింపులు చేయవని చెప్పడాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియంత్రణ పోకడలకు నిదర్శనంగా పేర్కొన్నారు.

## రెండేళ్ల తర్వాత హస్తినకు రేణుకాచౌదరి

- ఖర్గే సహా పార్టీ పెద్దలతో వరుస భేటీలు

**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ:** తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి బ్రహ్మాండంగా ఉందని, గెలుపు వాతావరణం ఇప్పటికే వచ్చేసిందని మాజీ మంత్రి రేణుక చౌదరి అన్నారు. రెండేళ్ల విరామం తర్వాత ఢిల్లీ చేరుకున్న ఆమె, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో పాటు పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావ్ థాకరేను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇన్నాళ్లుగా కాంగ్రెస్ నేతలకు బేడీలు వేసిన పోలీసులే ఇప్పుడు సలాం కొడుతున్నారని, ఇదే రేపటి విజయానికి సంకేతమని ఆమె వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా రాజకీయ పరిస్థితుల గురించి ప్రశ్నించగా.. తాను కేవలం ఖమ్మం జిల్లాకు మాత్రమే పరిమితమైన నేతను కాదని చెప్పారు. అయితే పొంగులేటి శ్రీనివాస రెడ్డి వంటి నేతల చేరికపై స్పందన కోరగా.. పార్టీలోకి ఎవరొచ్చినా మంచిదేనని సమాధానం చెప్పారు. పొంగులేటి సహా మరో పది మంది వస్తున్నారని, పార్టీని గెలిపించి ప్రజా పాలన తీసుకురావడం కోసం అందరం కలిసి పనిచేస్తామని అన్నారు. పొంగులేటి చేరికను రేణుక చౌదరి వ్యతిరేకిస్తూ గతంలో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె ఢిల్లీ పర్యటనకు ప్రాధాన్యత చేకూరింది. అయితే ఢిల్లీలో పార్టీ పెద్దలను కలిసిన తర్వాత మాత్రం పొంగులేటి చేరికను స్వాగతిస్తున్నట్టు వ్యాఖ్యానించారు.

అదే సమయంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభ గురించి ప్రస్తావించగా.. ఎవరు చెప్పారని ఆమె ఎదురు ప్రశ్నించారు. ఇది కేవలం చర్చ మాత్రమేనని, చర్చలకు జీఎస్టీ లేదు కాబట్టి ఏదైనా చర్చించవచ్చని అన్నారు. పార్టీలో కార్యకర్తలను బలోపేతం చేయాలని, ముఖ్యంగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించేవారిని గుర్తించి ప్రోత్సహించడంతో పాటు వారిని ఎలా కాపాడు కోవాలన్నదే చర్చనీయాంశమని రేణుక చౌదరి అన్నారు. ఎన్నికల తర్వాత రేణుక చౌదరి ఎక్కడ ఉంటారన్న ప్రశ్నకు బదులిస్తూ.. తనను ఎప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తగా చూడొచ్చని, మాజీలు, తాజీలు అంటూ ఏమీ ఉండవని ఆమె చమత్కారంగా వ్యాఖ్యానించారు.మరోవైపు పాట్నాలో జనతాదళ్ (యునైటెడ్) నేత, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సారథ్యంలో ఏర్పాటు చేసిన ప్రతిపక్షా ల సమావేశం గురించి ప్రశ్నించగా.. ప్రతిపక్షా లన్నీ ఏకతాటిపైకి రావడమే ఒక గొప్ప సంకేతమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రతిపక్షా లన్నింటిలో ఒకే తరహా భావన, ఆలోచన కనిపించడం సంతోషకరమని అన్నారు.

## బయోమెట్రిక్, ఫొటో ఎందుకు లేవు?

- ఓఎంఆర్ షీట్‌పై కీలక అంశాలు విస్మరించారెందుకు?
- టీఎస్‌పీఎస్సీని ప్రశ్నించిన హైకోర్టు
- వాటికోసం రూ. కొటిన్నర ఖర్చువుతోందని పేర్కొన్న టీఎస్‌పీఎస్సీ
- పరీక్షల నిర్వహణలో ఖర్చులు ముఖ్యం కాదన్న హైకోర్టు
- పరీక్షల కోసం అభ్యర్థులు ఫీజులు చెల్లిస్తున్నారు కదా!
- పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని టీఎస్‌పీఎస్సీని ఆదేశించిన న్యాయస్థానం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** ఈనెల జూన్ 11న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ ముగ్గురు అభ్య ర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకో ర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై న్యాయ మూర్తి జస్టిస్ పి.మాధవి దేవి విచారణ చేపట్టారు. అభ్యర్థుల బయోమెట్రిక్ సేకరించక పోవడం, ఓఎం ఆర్ షీట్‌పై అభ్యర్థుల ఫొటో, హాల్‌టికెట్ నెంబర్ లేకపోవడం అనుమానస్పదంగా ఉందని పిటిషనర్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఓఎంఆర్ షీట్‌పై హాల్‌టికెట్ నెంబర్, ఫొటో ఎందుకు లేవని, అభ్యర్థుల బయోమెట్రిక్ ఎందుకు సేకరించలేదని టీఎస్ పీఎస్సీను హైకోర్టు ప్రశ్నించింది. గతేడాది అక్టోబర్ 16న జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు చేసినవన్నీ రెండో సారి జూన్ 11లో జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు ఎందుకు చేయలేదని కోర్టు అడిగింది. దీనిపై టీఎస్‌పీఎస్సీ న్యాయవాది కోర్టుకు బదులిస్తూ... బయోమెట్రిక్, ఓఎంఆర్‌పై ఫొటోకు సుమారు రూ.1.50 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. పరీక్షల ఏర్పాటు ఎలా చేయాలన్నది టీఎస్‌పీఎస్సీ విచక్షణాధి కారమని కోర్టుకు వివరించారు. అనుభవం, నైపుణ్యంతో కమిషన్ తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను దాదాపు 3.80 లక్షల మంది అభ్యర్థులు రాయగా, అందులో కేవలం ముగ్గురు మాత్రమే పిటిషన్ వేశారని, మిగతా వారెవరూ అభ్యంతరాలు చెప్పలేదని టీఎస్‌పీఎస్సీ వాదించింది. పరీక్షల్లో ఎలాంటి అక్రమాలు జరగకుం డా అన్ని ఏర్పాట్లు జరిగాయని, ఆధార్, పాన్ వంటి గుర్తింపు కార్డుల ద్వారా ఇన్విజిలేటర్లు అభ్యర్థులను ధ్రువీకరించుకొని పరీక్షను నిర్వహించారని కోర్టుకు టీఎస్‌పీఎస్సీ వివరించింది.

అయితే పరీక్షల నిర్వహణలో ఖర్చులు ముఖ్యం కాదని, పారదర్శ కంగా పరీక్షలు నిర్వహించడం టీఎస్‌పీఎస్సీ చట్ట బద్ధమైన బాధ్యతని హైకోర్టు తెలిపింది. అయినా పరీక్షల కోసం అభ్యర్థులు ఫీజు చెల్లిస్తున్నారని కోర్టు ప్రస్తావించింది. పరీక్షల్లో అక్రమాలను నిరోధం చేందుకు ఒకరి బదులు మరొకరు రాయకుండా ఉండేందుకు బయోమెట్రిక్, ఫొటో, హాల్‌టికెట్ నెంబర్ వంటి కీలక అంశాలు అవసరం కదా అని పేర్కొంది. అలాంటి వాటిని విస్మరిస్తే ఎలాని పేర్కొంది. పిటిషన్‌పై మూడు వారాల్లో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ టీఎస్‌పీఎస్సీకు హైకోర్టు ఈమేరకు నోటీసులు జారీ చేసింది.

## సీరియల్ కిల్లర్ అరెస్ట్

- మైలార్‌దేవులపల్లి పరిధిలో ఒకే రాత్రి ఇద్దరిని హతమార్చిన వైనం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో:** వారం రోజుల వ్యవధిలో మూడు హత్యలకు పాల్పడి పోలీసులను, హైదరాబాద్ వాసులను నిద్రపోనివ్వకుండా చేసిన సైకో కిల్లర్‌ను ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. వరుస హత్యలకు చేసి నగరం విడిచి పారిపోయేందుకు ప్రయత్నించిన హంతకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి సీరియల్ కిల్లర్‌ను అరెస్ట్ చేశారు. ఇంకా ఇలా ఎవరినైనా హతమార్చాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మెయిన్ రోడ్డుపై జరిగిన జంట హత్యలు స్థానికంగా కలకలం సృష్టించాయి మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్‌కు అతి సమీపంలో రెండు హత్యలు జరగడంతో స్థానికులు ఒక్క సారిగా భయాం దోళనకు గురయ్యారు. రోడ్డు పక్కన దుప్పట్లు అమ్ముకునే వ్యక్తిని, షాప్ ముందు నిద్రిస్తున్న మరో వ్యక్తిని హంతకుడు గ్రానైట్ రాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేసినట్లు గుర్తించారు. ఈ హత్యలు జరిగిన 12 గంటల్లోనే హంతకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సీరియల్ కిల్లర్ హైదరాబాద్‌లోని నేతాజీనగర్, దుర్గానగర్ చౌరస్తా, కాటేదాన్ ప్రాంతాల్లో తిరుగుతూ.. వరుస హత్యలకు పాల్పడినట్లు పోలీసులు జరిపిన విచారణలో బయట పడింది. రోడ్డు పక్కన పడుకుంటున్నవారే లక్ష్యంగా హతమారుస్తున్నట్లు గుర్తించారు. బుధవారం ఇద్దరిని హత్య చేసిన నిందితుడు.. ఈ నెల 7వ తేదీన రోడ్డు పక్కన నిద్రిస్తున్న మరో వ్యక్తిని దారుణంగా హతమార్చినట్లు విచారణలో తేలింది. గంజాయికు బానిసైన వారు ఈ తరహా హత్యలు చేస్తారని.. నిందితుడి గురించి పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైద్యవిద్య ప్రవేశాలపై... జాతీయ కౌన్సెలింగ్‌కు రాష్ట్రం అభ్యంతరం

- కన్వీనర్ కోటా సీట్లు పూర్తి పారదర్శకంగా భర్తీ చేస్తున్నామని స్పష్టీకరణ
- కామన్ కౌన్సెలింగ్‌తో రిజర్వేషన్ల సమస్య న్యాయపరమైన వివాదాలకు దారి తీస్తుందని లేఖ

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** వైద్య విద్యలో ప్రవేశాలకు రాష్ట్రాల్లోని కన్వీనర్ కోటా సీట్లను జాతీయ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తామన్న నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసి) ప్రతి పాదనకు రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్రంలోని కన్వీనర్ కోటా సీట్లు పూర్తి పారదర్శకంగా భర్తీ అవుతు న్నాయనీ, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 15 శాతం సీట్లు అఖిల భారత కోటా కింద మినహాయించి మిగతా 85 శాతం సీట్లను ఆన్‌లైన్ ద్వారా మెరిట్ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నట్లు ప్రకటించింది. కొన్ని రాష్ట్రాలు ఎంబీ బీఎస్ కౌన్సెలింగ్‌ను ఆలస్యంగా నిర్వహించ డంతో పాటు సీట్ల భర్తీ ప్రక్రియ కూడా పారదర్శ కంగా ఉండటం లేదంటూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ మూడేళ్ల క్రితం కామన్ కౌన్సెలింగ్‌కు ప్రతిపాదిం చింది. నీట్ ఫలితాలు ఇటీవలే విడుదలైన నేపథ్యంలో దీనిపై అభిప్రాయాలు తెలపాలంటూ తాజాగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు మరోవారు లేఖ రాసింది. అయితే, నేషనల్ మెడికల్ కౌన్సిల్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసినట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రతీ ఏటా కన్వీనర్ కోటా సీట్లు పూర్తి పారదర్శకంగా అవుతున్నాయనీ, ప్రభుత్వవైద్య కళాశాలల్లో 15 శాతం సీట్లు అఖిల భారత కోటా కింద మినహాయిం చుకుంటే మిగిలిన 85 శాతం సీట్లను మెరిట్ ఆధారంగా పూర్తి పారదర్శకంగా ఆన్‌లైన్ ద్వారా భర్తీ చేస్తున్నట్లు ఎన్ఎంసికి రాసిన లేఖలో పేర్కొన్నట్లు తెలిసింది. జాతీయ కౌన్సెలింగ్ ద్వారా కన్వీనర్ కోటాలోని సీట్లను భర్తీ చేస్తే స్థానికంగా రిజర్వే షన్ల అమలులో సమస్యలు ఎదురవుతాయనీ, ఇది న్యాయపరమైన వివాదాలకు దారి తీస్తుందని లేఖలో పేర్కొన్నట్లు సమాచారం. అలాగే, రాష్ట్ర పున ర్విభజన చట్టం ప్రకారం...తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య 15 శాతం సీట్ల పంపిణీ అమలులో ఉందనీ, కామన్ కౌన్సెలింగ్ వల్ల దీన్ని అమలు చేయడం సమస్యగా మారుతుందని వివరించినట్లు తెలిసింది. కాగా, ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్ ప్రవేశాల కౌన్సెలింగ్‌ను ఏకకాలంలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం స్పష్టం చేసింది. ఆలిండియా సీట్లకు ఎన్ఎంసి జాతీయ

కౌన్సెలింగ్ నిర్వహించేతేదీల్లోనే రాష్ట్రంలోని ప్ర భుత్వ,ప్రైవేటు ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. వైద్య విద్యలో ప్రవేశాలకు సంబంధించి జాతీయ స్థాయిలో ఒకే విధానం అంటూ లేకపోవడంతో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో నెలలో సీట్ల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

దీంతో గందరగోళం నెలకొంటోంది. దీని దృష్ట్యా అన్ని రాష్ట్రాలు ఒకే సమయంలో సీట్లను భర్తీ చేసేందుకు వీలుగా జాతీయ కౌన్సెలింగ్ నిర్వహించే సమయంలోనే ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి సిద్ధంగా ఉన్నట్లు విశ్వవిద్యాలయం అధికారులు ఎన్ఎంసికి తెలియజేశారు. కాగా, రాష్ట్రంలో మొత్తం వైద్య కళాశాలలు 56 ఉండగా వీటిలో ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రైవేటు వైద్య కళాశాలలు 29, ఈఎస్ఐ కాలేజీ 1 ఉన్నాయి. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మొత్తం సీట్లు 3540 ఉండగా, ఈఎస్ఐ కాలేజీలో 100 సీట్లు,ప్రైవేటు కాలేజీల్లో మొత్తం సీట్లు కన్వీనర్ కోటా కలిపి 4800 సీట్లు ఉన్నాయి.

## టెన్త్ సోషల్ బుక్‌లో తప్పుగా ముద్రించిన రాజ్యాంగ పీఠిక

- కవర్ పేజీపై సోషలిస్టు, సెక్యులర్ పదాలు లేకుండా ముద్రణ
- అనుకోకుండా జరిగిందన్న ఎస్సీఈఆర్టీ డైరెక్టర్

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** పదోతరగతి సాంఘిక శాస్త్రం బుక్ కవర్ పేజీపై ముద్రించిన రాజ్యాంగ పీఠికలో సోషలిస్టు, సెక్యులర్ పదాలను రాష్ట్ర విద్యాశాఖ పరిశోధన శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ) లేకుండా ముద్రిం చింది. తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం రెండింటి లోనూ ఆ పదాలు లేకుండానే పీఠికను ముద్రించారు. అయితే గతేడాది ముద్రించిన ఎస్సీఈఆర్టీ ఈ ఏడాది మాత్రం ఆ పదాలను తొలగించడంపై వివాదం చోటు చేసుకుంది. దీనిపై టీచర్ సంఘాలు పండి పడుతున్నాయి. పదోతరగతి సాంఘిక శాస్త్రం బుక్ కవర్ పేజీపై రాజ్యాంగ పీఠికలో సోషలిస్టు, సెక్యులర్ పదాలను తొలగించి తప్పుగా ముద్రించిన ఎస్సీఈఆర్టీ అధికారులపై చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. అయితే దీనిపై స్పందించిన ఎస్సీఈఆర్టీ అది అనుకోకుండా జరిగిన తప్పిదమని అధికారులు వివరణ ఇచ్చారు. సవరించి మరోసారి ముద్రిస్తామని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డి ఈమేరకు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు
ఎన్ఐటి నెం.21/2023-24/ఎబిడి/డివి/ ఎన్ఐటి/270, తేది: 21.06.2023
కార్యనిర్వాహక ఇంజనీర్ (ఆర్ & బి), అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్ వారు 03 (మూడు) పనుల కొరకు టెండర్లు ఆహ్వానిస్తున్నారు. మొత్తం ఇసివి: రూ.23,15,662/-, డౌన్‌లోడ్ ముగింపు తేది: 24-06-2023 న మ.గం.2.00 లకు. బిడ్ తెరచు తేది: 24-06-2023 న మ.గం. 2.30ల తరువాత. ఫోన్ నెం.: 040-29700814 / సెల్ నెం. 9440818113. ఇ-మెయిల్: ee_abd@yahoo.com. తదుపరి వివరాల కొరకు https://www.tender.telangana.gov.in/ లో దర్శించండి.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్ (ఆర్&బి), అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
Ro No.788-DP/CL/Advt/1/2023-24, Dt. 22.06.2023

తెలంగాణ ప్రభుత్వము
టిఎస్ అటవీ శాఖ
తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీ, దూలపల్లి, హైదరాబాద్-500100
సంక్షిప్త టెండరు ప్రకటన (2వ పిలుపు)
ఆర్‌సి నెం.773/2023/ఎస్ తేది: 21.06.2023
(9) నెలల కొరకు టిఎస్ అటవీ అకాడమీ, దూలపల్లి, హైదరాబాద్ వారికి క్యాటరింగ్ సేవలలో కనీసం (3) సంవత్సరాల అనుభవం కలిగిన క్యాటరింగ్ ఐటెంలు (ఆహారం) యొక్క సరఫరా కొరకు సమోదిత క్యాటరింగ్ సంస్థల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడినవి. టెండరు షెడ్యూలు మరియు టెండరు షరతులను కార్యాలయ వేళలలో 26.06.2023 నుండి 03.07.2023న మ.2.00 గం.ల వరకు పొందవచ్చును. టెండర్లు 03.07.2023న మ.3.00 గం.ల వరకు స్వీకరించబడును మరియు 03.07.2023న సా.4.00 గం.లకు తెరువబడును. తదుపరి వివరాలను కార్యాలయం (ఫోన్ నెం.9440815591) నుండి పొందగలరు.
సం/- చీఫ్ అటవీ సంరక్షణాధికారి/డైరెక్టర్
Ro No.798-DP/CL/Advt/1/2023-24, Dt. 22.06.2023

## ఏడాది చదువు కోల్పోయిన విద్యార్థులు

- అనుమతులు రాకముందే అడ్మిషన్లు చేపట్టిన రెండు ప్రయివేటు వర్సిటీలు
- లక్షల్లో ఫీజులు వసూలు చేసి పరీక్షలు నిర్వహించని వైనం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలో పలు ప్రైవేట్ యూనివర్సిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. దీంతో విద్యార్థులు తమ భవిష్యత్తును కోల్పోవాల్సి వస్తోంది. ప్రైవేట్ వర్సిటీల ఆగడాలకు విద్యార్థులు విద్యాసం వత్సరాన్ని కోల్పోవాల్సి వస్తోంది. గతేడాది 2022-23 విద్యాసంవత్సరానికి ఐదు ప్రైవేట్ వర్సిటీలను ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ లో బిల్లు తీసుకొచ్చింది. అందులో గురునానక్ (ఇబ్రహీంపట్నం), శ్రీనిధి (ఘట్‌కేసర్), ఎంఎన్ఆర్, నిక్‌మర్, కావేరి యూనివర్సిటీలు ఉన్నాయి. బిల్లును అసెంబ్లీ ఆమోదం తెలిపిన తర్వాత గవర్నర్ ఆమోదం కోసం ఆ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం పంపించగా, దాన్ని పలు కారణాలతో తిరిగి సర్కారుకు గవర్నర్ తిప్పిపంపించారు. అయితే ఐదు యూనివర్సిటీల బిల్లు అసెంబ్లీలో ఆమోదం తెలపగానే కొన్ని యూని వర్సిటీలు అడ్మిషన్లకు తెరలేపాయి.

గవర్నర్ ఆమోదిం చకున్నా అడ్మిషన్లు చేపట్టాయి. గురునానక్, శ్రీనిధి యూనివర్సిటీలు డిగ్రీ, బీటెక్, బీఫార్మసీ తదితర కోర్సుల్లో సుమారు ఐదు వేల అడ్మిషన్లు చేపట్టినట్లు పలు విద్యార్థి సంఘాల నేతలు పేర్కొంటున్నారు. అడ్మిషన్లు చేప ట్టిన కాలేజీలు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించక పోవడంతో విద్యార్థులు గతంలో ఎన్నోసార్లు ఆందోళన బాట చేపట్టారు. ఏడాది గడిచినా ఆమోదం రాకపోవడంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని చెబు తున్నారు. అయితే దీనిపై స్పందించిన విద్యాశాఖ కార్య దర్శి ఆ రెండు వర్సిటీలకు కొన్ని రోజుల క్రితం నోటీసులు జారీ చేసినట్లు ఓ ఉన్నతాధికారి చెప్పారు. ఆ నోటీసులో విద్యార్థులు చెల్లించిన కోర్సు ఫీజు, సర్టిఫికెట్లను తిరిగి వెనక్కి ఇచ్చేయాలని ఆ ఉత్తర్వుల్లో సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు గతేడాది విద్యాసం వత్సరాన్ని కోల్పోవాల్సి వచ్చిందని విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి. అయితే ప్రైవేట్ యూని వర్సిటీల మానిటరింగ్ బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత లేకపోవడమే ఇలాంటి వాటికి కారణంగా కనడబుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి గుర్తింపు లేకుండా యూనివర్సిటీగా పేరు మార్చుకొని నడిపిస్తున్న గురునానక్ లాంటి యూని వర్సిటీలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జావెద్ డిమాండ్ చేశారు.

గత సంవత్సరం అడ్మిషన్ తీసుకొని ఇప్పటి వరకు ఏ ఒక్క సెమిస్టర్ పరీక్ష నిర్వహించ కపోవడంతో విద్యా ర్థులు ఆందోళన చెందు తున్నారని పేర్కొన్నారు. యూని వర్సిటీ పేరు చెప్పుకొని వేలాది మంది విద్యార్థుల జీవితాలతో విద్యాసంస్థలు ఆటలాడు తున్నాయని మండి పడ్డారు. అలాంటి యూనివర్సిటీలపై చర్యలు చేప ట్టి విద్యార్థుల భవిష్యత్తును కాపాడా లని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వన్యప్రాణులను కాపాడేందుకు ప్రత్యేక రక్షణ వాహనం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** ఆపదలో ఉన్న వన్య ప్రాణులు, పక్షులను కాపాడేందుకు అటవీ శాఖ సరికొత్త రక్షణ వాహనాన్ని (రెస్క్యూ వెహికిల్) అందుబాటులోకి తెచ్చింది. సామాజిక బాధ్యతలో భాగంగా సెక్రెటేరియేట్ కేంద్రంగా పనిచేస్తున్న యూనియన్ బ్యాంక్‌శాఖ సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో ఈ వాహనాన్ని సమకూర్చింది. అరణ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బ్యాంకు ఉన్నతధికారులు, అటవీ శాఖకు ఈ వాహనాన్ని అందించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు, చుట్టు పక్కల జిల్లాల్లో వన్యప్రాణాలు మానవ ఆవాసాల్లోకి వచ్చినప్పు డు ప్రమాదాల బారినపడినా, నెమళ్లు, ఇతర పక్షులు చిక్కుకుపోయినా సందర్భాలలో వాటిని రక్షించేందుకు ఈ వాహనం పనిచేస్తుందని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.ఎం.డోబ్రియల్ తెలిపారు. జంతువుల వేట, స్మగ్లింగ్ కార్యకలాపాలను నిరోధించేందుకు కూడా ఈ వాహనంతో కూడిన యాంటి పోచింగ్ టీం సత్వరంగా స్పందిస్తుందని తెలిపారు. అరణ్య భవన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800425 5364కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే వెంటనే స్పందిస్తామని తెలిపారు.

IFCI LIMITED
आई एफ सी आई लिमिटेड
(A Government of India Undertaking) (भारत सरकार का उपक्रम)
Registered Office : IFCI Tower, 61 Nehru Place New Delhi-110 019
Tel.: 011-41732000/41792800
Fax : 011-26230201
Website : www.ifciltd.com
CIN : L74899DL1993GOI053677
आज़ादी का अमृत महोत्सव
టెండరు నెం.ఐఎఫ్‌సిఐ/హెచ్ఓ/ఎం & ఆర్/04/2023-24 తేది :23.06.2023
స్విస్ ఛాలెంజ్ పద్ధతి క్రింద ఐఎఫ్‌సిఐ లిమిటెడ్ వారిచే ఆర్థిక ఆస్తుల యొక్క అమ్మకం
ఐఎఫ్‌సిఐ లిమిటెడ్ వారు దిగువ తెల్పిన ఎన్‌పిఏ/ఆర్థిక ఆస్తుల యొక్క అమ్మకం/బదలాయింపు కొరకు ఆర్‌బిఐ వారి రెగ్యులేటరీ నిబంధనల క్రింద అర్హులైన విధముగా బ్యాంకులు/ఎఫ్ఐలు/ఎన్‌బిఎఫ్‌సిలు/ఎఆర్‌సిలు నుండి బిడ్లు/ఆఫరు ఆహ్వానిస్తున్నారు.

| రుణగ్రహీత పేరు | ఆర్థిక ఆస్తి యొక్క స్వభావం | చెల్లించవలసిన బకాయి మొత్తం (రూ.కోట్లలో) (15/06/2023 నాటికి) | చేయబడిన ప్రతిపాదన (రూ.కోట్లలో) | అమ్మకం యొక్క నిబంధనలు | ఇఎండి (రూ.కోట్లలో) |
|---|---|---|---|---|---|
| మధుకాన్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ (ఎంఐఎల్) | నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు | 680.68 | 51.00 తొమ్మిది నెలలలో చెల్లించాలి | 100% నగదు | 5.00 |

అందుబాటులో గల సెక్యూరిటీ :
- వసంత విహార్, కొత్తఢిల్లీ వద్ద వీధి నెం.ఇ-14 వద్ద ఉన్న ఇంటి ఆస్తి (390చ.గ.లు) యొక్క పూర్తి తనఖా
- ఎంఐఎల్ యొక్క 38.87 కోట్ల అన్‌లిస్టెడ్ ఈక్విటీ వాటాల యొక్క తనఖా మరియు ఎంఐఎల్ యొక్క సబ్సిడరీలు/స్టెప్‌డౌన్ సబ్సిడరీలు/స్టెప్‌డౌన్-సబ్సిడరీలు (వివరాల కొరకు టెండరుడాక్యుమెంట్‌ను పరిశీలించగలరు) యొక్క అన్‌లిస్టెడ్ ఈక్విటీ యొక్క తనఖా.
- శ్రీ ఎన్.సీతయ్య యొక్క వ్యక్తిగత హామీ

పూర్తి నియమనిబంధనలతో టెండరు డాక్యుమెంట్ వెబ్‌సైట్ (http://www.ifciltd.com) under Tenders → Sale of Properties → NPA లో అప్‌లోడ్ చేయబడినది. ఆసక్తి వ్యక్తీకరణ (ఇఓఐ) సమర్పించుట కొరకు చివరి తేది :30.06.2023 ఇ-వేలం 12.07.2023న నిర్వహించబడును.
టెండరునకు ఏవేని సవరణ/చేర్పులు /అమెండ్‌మెంట్స్/సమయం పొడిగింపులు/ సందేహాలు మొదలగునవి వెబ్‌సైట్ (http://www.ifciltd.com) లో మాత్రమే ఉంచబడును.
గమనిక : ఏ కారణం చూపకుండానే పూర్తిగా లేదా పాక్షికంగా అన్ని లేదా ఏవేని బిడ్(లు) తిరస్కరించుటకు ఐఎఫ్‌సిఐ వారు హక్కు కలిగి ఉన్నారు.
ప్రదేశం: కొత్త ఢిల్లీ
తేది :23.06.2023
సం/- జనరల్ మేనేజర్ (మానిటరింగ్ & రికవరీ)